క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇమ్రాన్ ప్రతిభ



ఏటూరునాగారం: జిల్లాకు చెందిన ఇమ్రాన్‌కు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపినట్లు హ్యాండ్ బాల్ కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు. కరీంనగర్ జిల్లాలో అంబేడ్కర్ స్టేడియంలో ఈనెల 18 నుంచి 20 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ ద్వితీయ బహుమతి గెలుపొందడం జరిగిందన్నారు. ఉమ్మడి వరంగల్ జూనియర్ బాలుర టీం విజయంలో జిల్లా చెందిన క్రీడాకారుడు ఎండీ ఇమ్రాన్ కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఇమ్రాన్‌ను ములుగు జిల్లా క్రీడల అధికారి తులా రవి, జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి అభినందించారు.

పరామర్శ



వెంకటాపురం(ఎం): భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ గణపతి సోమవారం ఇంటివద్ద గుండెపోటుతో మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని కుటుంబాన్ని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందు పరామర్శించారు. గణపతి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా ప్రభాకర్

పలిమెల: బీజేపీ పలిమెల మండల అధ్యక్షుడిగా జనగామ ప్రభాకర్‌ను నియమించినట్లు మాజీ మండల అధ్యక్షుడు కోయాల్కర్ నిరంజన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన మాజీ మండల అధ్యక్షుడు నిరంజన్, మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ సునీల్ రెడ్డి, జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ నిర్దేశించిన పనులను పూర్తి స్థాయిలో నెరవేర్చడానికి కృషి చేస్తానన్నారు.

కాటారం మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్

కాటారం: బీజేపీ మల్హర్ మండల అధ్యక్షుడిగా పెద్దతూండ్ల గ్రామానికి చెందిన బండ శ్రీకాంత్ పటేల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆందోళన చెందవద్దు

కాటారం: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా రేషన్‌కార్డుల మంజూరు చేయడం జరుగుతుందని ఆందోళన చెందవద్దని యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్ అన్నారు. కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల విడుదలైన లిస్ట్‌లో పేరులేని వారు అయోమయానికి గురికావద్దని రేషన్‌కార్డు దరఖాస్తు స్వీకరణ, మంజూరు నిరంతరం కొనసాగే ప్రక్రియ అన్నారు. అర్హులైన వారు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నియామకం

చిట్యాల: తెలంగాణ ప్రదేశ్ ఎరుకుల సంఘం చిట్యాల యూత్ అధ్యక్షుడిగా దుగ్యాల సురేశ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు దుగ్యాల స్వామి సోమవారం తెలిపారు. ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఎరుకల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం సురేశ్ మాట్లాడుతూ.. యూత్ అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన సల్ల వసుమతి ఇటీవల సెల్‌ఫోన్ పోగొట్టుకుంది. బాధితురాలు కాళేశ్వరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై తమాషారెడ్డి ప్రత్యేక పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ రికవరీ చేసి ఆమెకు సోమవారం ఎస్సై, కానిస్టేబుల్ రమేశ్ అందజేశారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

కాళేశ్వరం: నేరాలకు, గ్రూపు తగాదాలకు పాల్పడవద్దని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రౌడీషీటర్లను ఎస్సై జి.తమాషారెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం పోలీసుస్టేషన్‌లో రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరాలకు పాల్పడితే, చట్టం ప్రకారం జీవితాంతం జైలులోనే గడపాల్సి వస్తుందన్నారు. నేర ప్రవృత్తిని వదిలించుకుని, కుటుంబ సభ్యులతో మంచి జీవనాన్ని ఏర్పరచుకోవాలన్నారు. రౌడీషీటర్లు తాత్కాలిక ఆనందాలకు నేరస్తులుగా మారవద్దన్నారు. మీ కార్యకలాపాలపై నిఘా ఉంచుతుందని హెచ్చరించారు.

ప్రమాదకరంగా రహదారి

వెంకటాపురం(కె): మండల పరిధిలోని కొత్తగుంపు గ్రామ సమీపంలో బీటీ రోడ్డు వర్షాకాలంలో కురిసిన వర్షాలకు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. దీంతో ఈ రహదారి వెంట రాత్రి సమయంలో ప్రయాణించేందుకు గ్రామస్తులు భయందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో రోడ్డు పైకి వస్తు గుంటలలో పడి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేయించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



కోతకు గురైన రోడ్డు

గిరిజనేతరులతో గిరిజన చట్టాలకు ముప్పు

- ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సిమూర్తి

వాజేడు: వలస గిరిజనేతరుల మూలంగానే గిరిజన చట్టాలకు ముప్పు ఉందని ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సిమూర్తి అన్నారు. మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో సోమవారం మండల అధ్యక్షుడు మొడెం నాగరాజు అధ్యక్షతన గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా గిరిజనేతరులు భవన నిర్మాణం చేస్తుంటే అధికారులు నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారని ఆరోపించారు. గడచిన 20 రోజులుగా ఎల్‌టీఆర్ చట్టాన్ని ఉల్లంఘించి నిర్మాణం చేస్తుండగా అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించు కోవడంలేదన్నారు. ఈ సమావేశంలో మహేష్, ఆదిత్య, యుగంధర్, ఈశ్వర్ రావు, ప్రసాద్, మల్లికార్జున్, జగపతి, రామకృష్ణ, సర్వేశ్వర్ రావు, చిరంజీవి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న నర్సిమూర్తి

సమస్యలు పరిష్కరించాలని వినతి



మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న భిక్షపతిగౌడ్

ములుగు: ఏజెన్సీ గౌడ్‌ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం జిల్లాకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం గౌడ జేఏసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సీతక్కకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్ మాట్లాడుతూ.. ఏజెన్సీలోని గౌడ్‌లను ఎస్టీలుగా గుర్తించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రత్యేక కమ్యూనిటి హాల్ నిర్మించాలని, సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. కాగా, ఏజెన్సీలోని గౌడ సొసైటీల పునరుద్ధరణకు తన వంతు కృషి చేస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్‌గౌడ్, గౌడ జేఏసీ నాయకులు అంతటి రమేష్‌గౌడ్, ఓడ రాజుగౌడ్, బండి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

వాజేడు: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని తాళ్లగూడెంకు చెందిన దుర్గం ప్రవీణ్ అక్కడి నుంచి గుడుంబా తరలిస్తుండగా వెంకటాపురం(కె) సీఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై రాజ్‌కుమార్ సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా దుర్గం ప్రవీణ్ ద్విచక్రవాహనంపై 120 లీటర్ల గుడుంబాను తరలిస్తుండడంతో పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు గుడుంబాను, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో ఏఎస్‌ఐ లతీఫ్, హెడ్ కానిస్టేబుల్ హరిప్రసాద్, తిరుపతి కానిస్టేబుల్లు నాగార్జున, చంద్ర శేఖర్, వెంకటేశ్వర్లు, హోంగార్డులు నర్సయ్య, గోవింద్ ఉన్నారు.

విద్యాశాఖలో అవినీతిని ప్రక్షాళన చేయాలని..



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గోవిందరావుపేట: జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రక్షాళన చేయాలని మంత్రి సీతక్కకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలో సోమవారం మంత్రి పర్యటన సందర్భంగా ఆమెను కలిసి విద్యాశాఖలో జరుగుతున్న అవినీతిని తెలిపారు. విద్యా శాఖధికారి కార్యాలయంలో డిప్యూటేషన్‌పై పని చేస్తూ పైరవీకారులుగా మారుతున్న ఉపాధ్యాయుల అక్రమాలపై మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర, జిల్లా నాయకులు చాప బాబు, వాసుదేవరెడ్డి, గన్ రెడ్డి ఆదిరెడ్డి, ఉప స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించొద్దు



దుప్పట్లు పంపిణీ చేస్తున్న పస్రా ఎస్సై కమలాకర్

- పస్రా ఎస్సై అచ్చా కమలాకర్

గోవిందరావుపేట: సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించవద్దని పస్రా ఎస్సై అచ్చా కమలాకర్ అన్నారు. మండల పరిధిలోని ప్రాజెక్టునగర్ గొత్తికోయగూడెంను ఎస్సై సందర్శించి, అక్కడి గిరిజనులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు సహకరించవద్దని అన్నారు. సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. గూడెంలోకి అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, వారికి తగిన పారితోషకం అందిస్తామని అన్నారు.

సరుకులు అందించాలి



వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

ములుగు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి సరుకులను ప్రభుత్వమే అందించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి బోడ రమేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. విద్యార్థులకు కోడిగుడ్డుతో భోజనం అందించడం సమస్యగా మారిందని అన్నారు. వంట కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు స్వరూప, లక్ష్మీ, పద్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో సర్వేను నిర్వహించాలి



రేగొండ: సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ రవి



చిట్యాలలో..

- ఆర్డీఓ రవి

చిట్యాల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో సర్వేను నిర్వహించాలని భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.రవి కోరారు. సోమవారం మండలంలోని ఒడితల గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమ, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్‌ఐ రాజు, ఏఈఓ రమణకుమార్, పంచాయతీ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

హైవే భూముల పరిశీలన

మొగుళ్లపల్లి: మండలంలోని రంగాపురం, మేదరమెట్ల గ్రామాల్లో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి సేకరించనున్న భూములను ఆర్డీఓ రవి సోమవారం పరిశీలించారు. గ్రామాల్లో చేపడుతున్న సర్వే వివరాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ సునీత, ఆర్‌ఐ సురేందర్ రెడ్డి, వ్యవసాయాధికారి సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేగొండ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా క్షేత్ర స్థాయిలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ రవి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై మండలంలోని పోచంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను సోమవారం ఆర్డీఓ పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, సర్వేలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఏఓ వాసుదేవారెడ్డి, ఏఈఓ ప్రవళిక, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

మొగుళ్లపల్లి: తుక్కుగుడలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై దాడిని నిరసిస్తూ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల ఆవరణలో కుల, మత ప్రస్తావన లేకుండా సామరస్య పూరిత వాతావరణం ఉండేలా చూడాలని కోరారు. దాడి చేసిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పింగిళి విజయపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పోలు నాగరాజు, ఉపాధ్యాయులు బోయిని కుమారస్వామి, రాజయ్య, సురేందర్, రాజు, చందర్, భాగ్య, శ్రీ,లలిత తదితరులు ఉన్నారు.

కాటారం: తుక్కగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడిని నిరసిస్తూ సోమవారం కాటారం ప్రభుత్వ పాఠశాల, మహాముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి దాడిని ఖండించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మహాముత్తారం మండల అధ్యక్షుడు జాటోత్ రామ్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో నాణ్యమైన విద్య

టేకుమట్ల: చిట్యాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నాణ్యమైన విద్య లభిస్తుందని టేకుమట్ల మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ మేకల రమేశ్ సూచించారు. సోమవారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని అంకుషాపూర్, సోమనపల్లి, సుబ్బక్కపల్లి, పంగిడిపల్లి, రామకిష్టాపూర్(టి) ప్రాథమిక పాఠశాలల్లో మోడల్ స్కూల్ విద్యపై అవగాహన కల్పించారు. 2025-26 విద్యా సంవత్సరానికి మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో జేఈఈ, ఐఐటీ, నీట్, ఒకేషనల్ తరగతులు నిర్వహిస్తారని అన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో పాటు, పాటు బస్ సౌకర్యం ఉందన్నారు. ప్రవేశాల కోసం ఫిబ్రవరి 28లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖలీంపాషా, రాజు, పుల్ల రాజు, మోరె సాగర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

గుంతలు పూడ్చిన పోలీసులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు ఐటీడీఏ పీఓ గెస్ట్‌హౌజ్, ఐటీడీఏ ఎదురు రోడ్డు మీద ఏర్పడిన గుంతలను పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం పూడ్చివేయించారు. గుంతల వద్ద కంకర, రెడ్‌మిక్స్ వేసి చదును చేయించారు. గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛందగా పూడ్చివేయించినట్లు ఎస్సై తాజొద్దీన్ తెలిపారు. గతంలో కూడా ఇక్కడ గుంతలు పూడ్చినప్పటికీ వాహనాల రద్దీ వల్ల మళ్లీ ఏర్పడుతున్నాయన్నారు. దీనిపై శాశ్వత పరిష్కారం కోసం దృష్టిపెడుతున్నట్లు తెలిపారు.



గుంతలను పూడ్చివేస్తున్న పోలీసులు

హామీలు అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్య

ములుగు రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్యగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లాకేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏఓ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గీతా కార్మిక వృత్తి చేపడుతున్న ప్రతి ఒక్కరికీ సేఫ్టీ మోకులు అందించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో రద్దు అయిన కల్లుగీతా సొసైటీలను పునరుద్ధరించాలని అన్నారు. జీఓ నంబర్ 560 ప్రకారం ప్రతి సొసైటీకి 10 ఎకరాల భూమి కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండబోయిన రవిగౌడ్, మల్లేష్, శ్రీనివాస్, శ్రీధర్, రాజు, సాంబయ్య, రమేశ్, శోభన్, జనార్ధన్ పాల్గొన్నారు.



ఏఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

భారతరత్న అందించిన ఘనత బీజేపీదే..

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీతయ్య

ములుగు రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు భారతరత్న పురస్కారాన్ని అందించిన ఘనత బీజేపీదే అని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాప సీతయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా అధ్యక్షుడు బలరాం, రవింద్రాచారి, భూక్య జవహర్‌లాల్ యాదిరి, రవిరెడ్డి, సుధాకర్, జనార్ధన్, శ్రీనివాస్, నాగరాజు, మల్లేష్, సతీష్, లక్ష్మణ్, చక్రవర్తి, సమ్మక్క, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యాప సీతయ్య

ఇళ్ల స్థలాల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నూడి కృష్ణారెడ్డి

గోవిందరావుపేట: పేదల ఇళ్ల స్థలాల కోసం ఐక్యంగా ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సైడి కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పస్రా గ్రామంలో కడారి నాగరాజు అధ్యక్షతన సుందరయ్య నగర్ మూడోవ వార్షికోత్సవం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ.. పేదలందరూ పట్టాలు సాధించేంత వరకు పోరాడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న ప్రతీ ఒక్కరి ఇంటిని గ్రామ పంచాయతీలో నమోదు చేసి ఇంటి నంబర్ ఇవ్వాలని కోరారు. అనంతరం సుందరయ్య నగర్ నుంచి ర్యాలీగా వెళ్లి ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి, చిట్టిబాబు, రాజేష్, సోమ మల్లారెడ్డి, మురళి, ఉపేంద్రచారి, సూర్యనారాయణ, ఆదిరెడ్డి, రమేశ్, రాజేశ్వరీ, కవిత, రజిత, రాజు, సువర్ణ, రాంబాబు, సమ్మక్క, ఆంజనేయులు, సులోచన, శారద, ఇలాయాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

దళారులను నమ్మి మోసపోవద్దు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్

వాజేడు: రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెడుతున్న ప్రతీ పథకాన్ని పేదలకు అందేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల పూడి విక్రాంత్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ఇప్పిస్తామని చెప్పి పేదల వద్ద కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి దళారులను పేద ప్రజలు నమ్మవద్దని కోరారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను అధికారులు సర్వేలు, ఇతర అంశాలను సేకరించి గ్రామ సభలను నిర్వహించి ఎంపికైన లబ్ధిదారులు ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపిస్తారని తెలిపారు. అలాంటప్పుడు దళారులు డబ్బులు ఇస్తే పథకాలు రాకపోగా ప్రజలు నష్టపోయే అవకాశం ఎక్కువగా ఉందని ఏ ఒక్కరు కూడా అలాంటి వారిని నమ్మవద్దని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాద రాజు, దుర్గారావు, ఖాజావలి, ఎల్లయ్య, మడకం భీమయ్య, కాకర్ల పూడి సాయి కల్యాణ్, చిక్కుడు వెంకటేశ్వర్లు, సుధీర్ ఉన్నారు.



మాట్లాడుతున్న విక్రాంత్

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

- ఎంపీఓ వీరస్వామి

కాటారం: అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని ఎంపీఓ వీరస్వామి హెచ్చరించారు. మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగారం క్రాస్ వద్ద కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను సోమవారం ఎంపీఓ పరిశీలించారు. అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపడితే ఊరుకునేది లేదని నిర్మాణదారులను హెచ్చరించారు. గ్రామ పంచాయతీ ద్వారా అనుమతి పొందిన తర్వాతనే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఎంపీఓ వెంట పంచాయతీ కార్యదర్శులు కృష్ణవేణి ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపీఓ వీరస్వామి